# ఆహుతి

ఉమ్మెంతల వెంకటరెడ్డి



కరీంనగర్ —

ఆఫీసులు వదిలి పెట్టిన టైము.

రోడ్లన్నీ రద్దీగా వున్నాయి.

దయాకర్ ఆఫీసు వదలగానే రూంకు బయలు దేరాడు. అతని పేరుకు తగ్గట్టు అతని మనస్సు అతిసున్నిత మైంది.

టవర్‌రోడ్ మలుపు తిరిగాడు.

పదిగంటలు విధివిరామం లేకుండా పనిచేసి అలసిన అతని శరీరానికి వేడి నీరుతో సేద తీర్చుకోవాలని 'వెల్‌కమ్ హోటల్' లోకి దారి తీశాడు.

కాఫీనీరు సేవించి బయటకి వచ్చి రాత్రి కాలక్షేపానికి ఓ సాహిత్య పత్రికను కొన్నాడు.

సిగరెట్‌ను వెలిగించి పత్రిక పేజీలను తిరగేయ సాగాడు. ఒకపేజీ దగ్గర అతని చూపులు ఆగి పోయాయి. 'అబల ఆహుతి' అన్న కథ అతన్ని ఆకర్షించింది. వడుస్తూనే చదవసాగాడు. కథ ఉత్తరాంక మలుపుతిరిగింది. అతని కళ్ళు నిలిచాయి. ఒకచేత్తో కర్‌ఛీప్‌తో కళ్ళను తుడుచు కుంటూనే చదవసాగాడు.

కథ అయిపోయినట్టుంది. పేపర్ మలచాడు "పాపం! అబల ఏమి చేయగలదు" అతని మనస్సు ఆ కథలోని నాయకికి జరిగిన అన్యాయానికి చాలా బాధపడసాగింది రూంకు చేరుకున్నాడు.

అతనికి, తనరూం ముందు కనపడ్డదృశ్యాన్ని చూచి ఆశ్చర్యపోయాడు. ఒక అబల అతని రూం ముందు సొమ్మసిల్లి పడివుంది. ఆమె ఆకారాన్ని బట్టిచూస్తే పిచ్చిదానిలా చింపిరి గుడ్డలతో, చెదిరిన కురులతోవుంది. అయినా ఆమె ముఖంలో ఏదో ఆకర్షణవుంది. 20 సంవత్స రాలకు పైన వుండవు ఆమె పరిస్థితి అదో యిటో అన్నటుగావుంది.

ఆమెను చూస్తున్నకొద్దీ కథలోని అబలగుర్తు కొస్తుంది. అప్రయత్నంగా అతని నోటినుండి 'పాపం' అన్న సానుభూతి వాక్యాలు వెలు వడ్డాయి. ఆమెకు పట్టిన గతి ఈమెకు పట్టలేదు గదా?" అన్న ప్రశ్న అతనిలో మెదిలేసరికి చలించిపోయాడు.

పత్రికను అక్కడ గిరవాటేసి ఆమెను మెల్లగా కదిపాడు. లాభంలేదు లోనికెళ్ళి గ్లాసులో నీళ్ళు తెచ్చి ఆమె ముఖంపై చిలక రించాడు.

ఆమె మెల్లిగా కదిలింది కళ్ళుతెరిచింది కూడా.

అతని ప్రాణం తేలికైంది. ఆమెను అతి కష్టంమీద లోనికి తీసుకపోయి మంచంలో పరుండబెట్టిమంచినీరు త్రాగించాడు.

ఆమె అతనివైపు దీనంగా, వాత్సల్యంగా చూచింది. ఆ చూపుకు అతని మనస్సు వికవిక అయింది.

"నీ పేరు?" - అడిగాడు.

"సుశీల" - చెప్పింది మెల్లగా.

"నీకీ దుస్థితి ఎందుకేర్పడింది?"

మీ మంచి మనస్సుకు నా ధన్యవాదాలు. మీ వంటి ధర్మాత్ములు ఉన్నారు కనుకనే దేశం నాలుగు పాదాలు మీదుగా నడుస్తూంది. నా ఈ దుస్థితికి మూలకారణం నా జీవితచరిత్ర. నేను పుట్టినప్పటి నుండి ఇప్పటివరకు ఒక కథలా జరిగింది. పుట్టుకతోనే తల్లిని దూరంచేసుకున్న దురదృష్ట వంతురాల్ని. అప్పటినుండి నా భారమంతా నాన్నగారే

కాలం గడుస్తున్న కొద్దీ అమ్మను మర్చిపోయే సమయంలో, కొంతమంది పెద్ద మనుష్యుల ప్రోత్సాహంవల్ల, బంధువుల బలవంతంమీద, మొత్తానికి ఎలాగైతేనేం నాన్నను రెండవపెళ్ళికి ఒప్పించారు అపుడు నాకు ఎనిమిది సంవత్సరాల వయస్సు.

మీనాక్షితో నాన్న పెళ్ళి జరిగింది. ఆమెను పిన్నీ అని ముద్దుగా పిలిచేదాన్ని. అమ్మ ప్రేమను ఆమెనుండి పొందాలను కున్నాను. ఆశలు పెట్టు కున్నాను. పిన్ని మంచిదని ఎగిరి గంతులేశాను,

రెండు సంవత్సరాలు గడిచాయి అప్పుడప్పుడు పిన్ని నా మీద మండివడ్డా, వాటిని లెక్కచేయక ప్రేమతో పిన్నిని చూచేదాన్ని. కాని పిన్నిమాత్రం మాటిపోటి మాటలతో నన్ను బాధపెట్టేది.

"తల్లిలేని జీవితం దేవుడిలేని దేవాలయం" వంటిదని పెద్దలన్న దాంట్లో సత్యం దాగివుందని అప్పుడు తెలుసుకున్నాను

నాన్నను పూర్తిగా లోబరుచుకుంది.

ప్రొద్దున లేచింది మొదలు, రాత్రివరకు ఏదో పనుందని పురమాయిస్తూ ఒక్క ఘడియకూడా తీరుబడిలేక హింసలు పెట్టేది.

నాన్న ప్రొద్దుననగా పొలంవెళ్ళి ఏ రాత్రికో వచ్చేవాడు. అందువల్ల నా కష్టాలన్నీ నాన్నకు తెలిసేవికావు. తెలిసినా పిన్నిచేతిలో కీలుబొమ్మ గాబట్టి ఏమనక పోవచ్చు.

నాలోని బాధను ఎవరికి చెప్పను? అమ్మ జ్ఞాపకం వచ్చేది. కుమిలి కుమిలి ఏడ్చేదాన్ని, చావాలనిపించేది.' కాని చచ్చే సాహసం నాలో లేదు. భగవంతుడా! ఆ ధైర్యంకూడా ఎందుకు

ఇవ్వలేదు." అని ఏడ్చేదాన్ని.

ఓ రోజు నా కష్టాలన్నీ నాన్నకు విన్నవించాను. నాన్నగారి సంగతి వేరే చెప్పనక్కర్లేదు. అయినా తండ్రి అనే మమకారంతో చెప్పాను. అలా చెప్పినందుకు పిన్ని ముందరే నానా మాటలన్నాడు.

ఆ రాత్రి నా బాధ చెప్పనలవికాదు. నాన్న నన్ను తిట్టినందుకు నాకు బాధలేదు. కాని పిన్ని ముందు నిలబడి నానా మాటలు అనేసరికి నా ప్రాణం పై పైనే లేచి పోయింది.

విశ్వాన్ని నమ్మలేని ఈ లోకంలో న్యాయానికి తావులేదు.

ఈ సంఘటన జరిగినప్పటినుండి పిన్ని చేష్టలు అధికమయ్యాయి. కారాలు మిరియాలు రువ్వడమే కాక నా మీదే చేయి చేసుకునేది. 'పిన్ని నన్ను కొట్టింది' అని నాన్నకు చెప్పితే, 'ఏం తప్పుపని చేశావో అందుకే కొట్టింది. అయినా నీ మంచికే కొట్టింది.' అనేవాడు.

నా అనేవారు నాకెవరు లేరు. ఉన్న ఒక్క నాన్న పిన్ని వలలో చిక్కుకున్నాడు. ఇక మిగిలింది ఆ భగవంతుడు. వాడినే నమ్ముకున్నాను.

రోజులు, వారాలు, నెలలు నన్ను అపహ్యంచుకుంటూ పరిగెత్తాయి.

పిన్ని మగ బిడ్డను కంది. నాకు తమ్ముడు పుట్టాడని నేనెంతో సంతోషించాను. వాణ్ణి ముద్దుగా 'రాము' అని పిలిచేదాన్ని, ఆడించేదాన్ని. పిన్నికి వాడంటే ప్రేమ - నాక్కూడా వాడంటే మమత. ఆ మమకారానికి పిన్ని ఈర్ష్యపడేది.

ఒకరోజు పిల్లలందరు కలిసి మా ఇంటి ముందు ఆడుకుంటున్నారు. ఉన్నట్టుండి ఓ పిల్లాడు రామును కొట్టి పారిపోయాడు. వాడు ఏడ్వటం ప్రారంభించాడు. లోపలనుండి నేను పరుగెత్తుకొచ్చి ఊరడించాలని ప్రయత్నం చేసినా వాడింకా ఎక్కువ ఏడ్చాడు. అప్పుడే లోపలనుండి పిన్ని వచ్చి నా మీద మండిపడింది. "పుట్టినప్పుడే తల్లిని పోగొట్టుకున్న పాపాత్మురాలివి. నా కుమారుణ్ని కూడా మింగేయాలనుకున్నావా? నీకిదేం పోయే కాలమే.... కొబ్బరిచెట్టు పిడన మరో చెట్టును పెరగనీయదు." అని రుసరుసలాడి బాబును లాక్కుని లోనికెళ్ళింది.

ఆమె మాటలు నా మీద పిడుగులా పడ్డాయి. "భగవాన్! ఎందుకీ శిక్ష. నేనేం తప్పుపని చేశాను. మా అమ్మను తీసుకుపోయినట్టు నన్ను కూడా తీసుకుపో". నాలో నేను మదనపడ్డాను.

అంతలో పిన్ని బయటకు వచ్చి "ఓసేమొద్దు! అలానే బెల్లంకొట్టిన రాయిలా పడుంటే ఈ పనంతా ఎవరు చేస్తారనుకున్నావు" ఎడమ చేతిలో చీపురు కట్టతో ప్రత్యక్షమైంది. సినిమాల్లో సూర్యకాంతం నా కళ్ళముందు మెదిలింది. ఆమె భీకర ఆకారానికి జంకి నా పనిలోనికి ఉపక్రమించాను.

ఓనాడు జ్వరంతో మంచమెక్కాను. వేడితో నా శరీరం దహించుకు పోయింది. ఆ నాడు పని చేయలేకపోయాను.

పిన్ని విసురుగా వచ్చి "ఏమే మహా! పొద్దెక్కేదాకా అలా ముసుగుతన్ని పడుకుంటే పనంతా నీ మిండడు చేస్తాడనుకున్నావా? లే...లే...నీ దొంగవేషాలు నా దగ్గర సాగవు" అంది.

"పిన్నీ! జ్వరం వచ్చింది. పనిచేసే స్థితిలో లేను" మెల్లిగా విన్నవించాను.

నా విన్నపం ఆమె చెవికెక్కలేదు. కనీసం నా పరిస్థితి చూసైనా జాలి కలగలేదు. పైగా అనరాని మాటలంది. నేనెంత మొరపెట్టుకున్నా ఆ కర్కశగుండె కరగకపోగా నన్ను నానా హింసలు పెట్టి మూలనున్న రోకలి కర్రతో బాదబాదింది.

ఆమె దెబ్బలకు నేను సొమ్మసిల్లి పడిపోయాను. పూర్తిగా చావగొట్టినా బాగుండేది. అమ్మను తల్చుకొని వెక్కివెక్కి ఏడ్చాను.

నేను ఆ ఇంటికే లోకువయ్యాను. ఆ ఇంటికే కాదు ఆ గ్రామానికే లోకువయ్యాను. నన్ను చూస్తే పిల్లా పెద్దలంతా హేళన చేసేవారు. వాళ్ళ హేళనకు నా మనస్సు కుతకుత ఉడికి పోయేది. అయినా అబలను ఏం చేయగలను? ఇంట్లో గెలవనిదాన్ని బయట ఎలా గెలుస్తాను.

భగవంతుడు వున్నాడు. అతను దయామయుడు. దయార్ద్ర హృదయుడు అని అనుకున్నాను. కాని, రోజులు గడిచినకొద్దీ, కష్టాలు ఎక్కువవుతున్నకొద్దీ, అసలు భగవంతుడు లేడు. ఉన్నా నాపై పగ పట్టాడు అనుకున్నాను. అప్పటి నుండి దేవుడంటే అసహ్యం, కసి, ద్వేషం కలిగాయి. దేవునికే జాలి, దయ, మమత, మమకారం లేనపుడు, తుచ్ఛమైన (కోపగించుకు గాక) ఈ మానవుల దగ్గర నీతి న్యాయం ఎక్కడుంది.

ఎద్దుపుండు కాకికి ముద్దా? అన్న సామెత పిన్ని చేత రూఢే అయింది. ఏది ఏమయిన విధి చేతిలో మానవులు కీలుబొమ్మలు. కష్టాలతో మరి కొంతకాలం గడిచింది.

పదహారు ఏండ్ల వయసులో నాపరువం అడుగు పెట్టింది. సుఖమంటే ఏమిటో ఎరుగను. అయినా నా పరువం పరవళ్ళు తొక్కింది.

నా పెళ్ళి తీరని సమస్యగా మారింది. కట్నాలు, వరకట్నాలు అని కొండై చూస్తున్న రోజుల్లో

# "ఉపాధ్యాయుణ్ణి నేను"

బ్రతకలేక బడిపంతులన్నారు
పంతులుగాకూడా బ్రతకలేకున్నాను
ఉపాధ్యాయుణ్ణి నేను.........

పసిపిల్లల భావిజీవిత పునాది నేను
పదిమందిచే నమస్కరింపబడే వాణ్ణి నేను
గౌరవప్రమైన జీవితము గడపవలసిన వాణ్ణి నేను
కాని అలా కాలేకున్నాను
ఉపాధ్యాయుణ్ణి నేను.........

నెలసరి జీతపురాళ్ళే నా కాధారము
భార్యా, పిల్లల జీవనభత్యము
కొన్నిమాసాలుగా జీతాలు రాకున్నాయి
బ్రతకలేకున్నాను
ఉపాధ్యాయుణ్ణి నేను.........

పస్తులతో బ్రతుకుసాగించలేక
పదిమందిలో పరువు అమ్ముకొని
నలుగురిలో తలతాకట్టుపెట్టి
బ్రతకలేక బ్రతుకుతున్నాను
ఉపాధ్యాయుణ్ణి నేను.........

—బి. సరస్వతి

ళ్ళి జరుగుతుంది ఎలా? అప్పుచేసి పెళ్ళి చేద్దా ని నాన్న అనుకున్నా, పిన్నిమాత్రం సుతరాం వ్పుకోలేదు.

ఎలాగైతేనేం - కట్నంలేని సంబంధాన్ని చ్చారు. నేను సంతోషించాను. ప్రతి స్త్రీ భర్త న్నిధ్యంలో గడపటమే కోరుకుంటుంది. అలాగే ను కోరుకున్నాను అష్టకష్టాలు పడుకుంటూ న్నికింద జీవచ్ఛవంలా జీవించే బ్రతుకు తప్పు ందని ఆనందపడ్డాను. మళ్ళీ కొత్త జీవితంలో డుగుపెట్ట బోతున్నందుకు అమ్మను తలుచుకుని అమ్మా! నీ బిడ్డ కష్టాలన్ని పటాపంచలయే మయం ఆసన్నమైంది" - అని సంబరపడ్డాను.

పెళ్ళిచూపులు - నాకు కాబోయే స్వామిని డాలన్న కోరిక ఆకాశమంత పెరిగిపోయింది. ల్లిగా తలుపు కన్నంలోనుండి తొంగిచూచాను.

అంతే! మిన్నువిరిగి మీదపడ్డట్టు, భూమి బద్దలయినట్టు, నా శరీరం గజ గజ వణికింది. మ్మలేక మళ్ళీ చూచాను. అతనికి యాభై సంవత్సరాలకు పైగా వున్నాయి. ముసలివాడిలా ముసలివాడే) వూగిపోతున్నాడు.

నాన్న పిన్నిల మీద కోపంవచ్చింది. పేదవాని కోపం పెదవికి చేటు అన్నట్టే అయింది నా గతి.

పిన్నివచ్చి గర్జించి నన్ను బలవంతంమీద తీసుకపోయింది. నా కన్నీటి గోడునుచూచి ఒక్కరు జాలిపడలేదు. నెమలికంటికి నీరుకారితే వేటగాడికి దయ కలుగుతుందా?

నేను వాళ్ళకు నచ్చానట. పెళ్ళి తొందర్లో జరపాలని ముహూర్తం తొందర్లోనే పెట్టారు.

ఒక్కొక్కరోజు పెళ్ళి ముహూర్తం దగ్గర పడుతూంటే నాలో ఆలోచనలు అధికం అయ్యాయి.

స్వతంత్రంలేని ఇంట్లో 'అన్నం' తినుటకన్నా స్వతంత్రంగా వుండి గంజితాగుట మేలన్నారు పెద్దలు. అందుకే ఇంటినుండి వెళ్ళిపోవాలని నిశ్చయించుకున్నాను.

"బయటికి వెళ్ళి ఏం చేస్తావు? ఏ విధంగా బ్రతుకుతావు?" నా ఆత్మ హెచ్చరించింది.

"అది తరువాత విషయం. ముందు ఆ ముసలి వాని బారినుండి తప్పించుకోవాలి. ఈ సువిశాల విశ్వంలో ఎచ్చటైన బ్రతకొచ్చు." - అంతరాత్మ బదులు పల్కింది.

అవును, ఎచ్చటైనా బ్రతకొచ్చు. నారుపోసిన వాడు నీరు పోయక పోతాడా? - అనుకున్నాను.

అనుకున్న ప్రకారం ఓ రోజు రాత్రి ఇంటి నుండి బయటపడ్డాను. ఎక్కడికెళ్ళాలో నిర్ణయించుకోలేదు. నా కాళ్ళే ముందుకు దారి తీస్తూవుంటే నడిచాను. తెల్లారేసరికి ఇక్కడికి చేరుకున్నాను.

కరీంనగర్ నాకు కొత్త. అయినా రోడ్లన్ని తిరిగాను. కొందర్ని పని కల్పించమని అడిగాను. మరికొందరికి నా పరిస్థితినంతా విన్నవించి ఏదైనా పని చూపించమని బ్రతిమాలుకున్నాను. చెవిటి వాని ముందు శంఖమూదినట్టే అయింది.

రోజులు గడుస్తున్నాయి నా అవతారం రోజు రోజుకు మారింది. ఈ కలికాలంలో నాలాంటి అభాగినులకు స్థానం లేదు. నాబట్టలన్నీ మాసి, తలంతా చిందరవందరగా అసహ్యమనిపించేలా వున్నాను. కాని నా వయస్సు యువకుల్ని నావైపు అదోలా చూసేటట్టు చేసేది. వాళ్ళ చూపులను తప్పించుకుంటూ తిరిగేదాన్ని. చివరికి నడిచే స్థితికికూడ దిగజారేది.

ముగ్గురు నల్గురు యువకులు నా ముందుకు వచ్చి "తిండి లేక ఎన్ని రోజులు వుంటావు. ఇంత చిన్న వయస్సులో నీవు బాధపడుతూంటే మాకెలాగో వుంది 'కొత్తపల్లి' లో బీదలపాలిట ఒక సత్రం వుంది. అక్కడికి వెళ్ళావంటె నీకే లోటు వుండదు" అని చెప్పారు.

వాళ్ళ మాటలు నాకు వేదవాక్కులా అనిపించాయి. వాళ్ళ మాటలపై వున్న నమ్మకంతో కొత్తపల్లికి దారి తీశాను నాలుగైదు మైళ్ళు ఎలా నడవాలి? అయినా నడవాలి. వీలులేదు అనుకుని నడకకు బుద్ధి చెప్పాను.

రవి పడమటి కొండల్లో దాగుడుమూతలాడుకొని వెళ్తున్నాడు. ఎఱ్ఱని లేతకిరణాలు బంగారు రంగులో నిగ్గుదేలి నిగ నిగ లాడుతున్నాయి. పక్షులు తమ గూళ్లోకి బారులుగా వెళ్తున్నాయి. వాతావరణం చల్లగా వుంది

కొత్తపల్లిని తొందర్లో చేరాలని లేని సత్తువ తెచ్చుకుంటూ నడుస్తున్నాను.

చుట్టూ వున్న వెలుగును మ్రింగుతూ చీకటిని అవరించుకోసాగింది. అక్కడ చుట్టుప్రక్కల అన్నీ గుట్టలే, గుబురుగా పెరిగిన చెట్లు భయంకరాన్ని వుసిగొల్పేటట్టు వుంది. అక్కడి వాతావరణం.

భయపడుతూనే నడవసాగాను.

రోడ్డు ప్రక్కనున్న గుబురు చెట్ల చాటునుండి నలుగురైదుగురు యువకులు ఒక్కసారే అడ్డుగా వచ్చి నిల్చున్నారు. వాళ్ళను చూచి నిలువెల్లా వణికి పోయాను.

వాళ్ళనవ్వులు, వెకిలి మాటలు నా అనుమానాన్ని రుజువు చేసింది. భయంతో వాళ్ళను చూస్తుండిపోయాను ఆ గుంపులోని ముగ్గుర్ని చూచిఆశ్చర్యపోయాను కుట్రపన్ని నన్నిక్కడికి రప్పించుకున్నారని అపుడు తెలిసింది. అప్పటికే పరిస్థితి విషమించింది. బలవంతాన నన్ను రోడ్డు క్రిందికి లాక్కుపోయారు. నోరెత్తి గోలచేసినా ఆదుకునేవారెవరు లేరక్కడ.

మీకు చెల్లెలు లాంటిదాన్ని అని అన్నా ఆ రాక్షసుల హృదయాలు కరగలేదు. గుబురు చెట మధ్యకి తీసుకుపోయి వాళ్ళ యినుపకౌగిట్లో బంధించారు.

నన్ను ఇష్టమొచ్చినట్లు, నానా హింసలు పెట్టి నన్ను అనుభవించారు. ఒకరిపై ఒకరు... స్పృహ ఎప్పుడో కోల్పోయాను. ఆ రాత్రి చనిపోయిన జీవచ్ఛంలా అక్కడే వున్నాను. తెల్లారింది నా గుడ్డలు ఎక్కడో వున్నాయి. వాటిని అందుకోవాలని ప్రయత్నించినా. లేవలేని స్థితిలో వున్నాను.

నా గుండెలో ఏదోకోత, నరనరాల్లో ఏదో మోత, నా ఊపిరి తిత్తులన్ని వాళ్ళ బలాలకు తెగినట్టున్నాయి. శ్వాససరిగ్గా ఆడటంలేదు.

నా హీన పరిస్థితికి వెూడు వెూడున ఏడ్చాను ఇంతకన్నా మరేం చేయను. ఏలాగో లేచి చీరెను అందుకుని చుట్టుకుని నడవబోయాను. తూలి క్రింద పడబోయి బండ ఆసరాతో నిలబడ్డాను. అతికష్టం మీద రోడ్డుమీదికొచ్చాను.

ఈ పాట్లకన్నా, ఇంట్లో పిన్నిపెట్టిన పాట్లే నయమనుకున్నాను తల్లిదండ్రుల్ని దిక్కరించి ఇంటినుండి వచ్చిన ఆడదానిగతి ఇంతేననుకున్నాను రాహుల్లా వెంటాడే మగ పురుగులు వున్నంతమట్టుకు ఆడది సర్వనాశనం కాక తప్పదు - అనుకుంటూ నడవసాగాను నడకకు సత్తువలేదు తూలి పడ్డాను ఏదో చప్పుడుకు. ఒక యువకుడు వచ్చి లేవదీసి తనకారులో వేసుకుని తనింటికి తీసుకపోయాడు

అతడు భగవంతుడిలా వచ్చాడనుకున్నాను. కాని పైకికళ్ళు లోన కుళ్ళు ఉంటాయని అతని వల్ల తెలిసింది జీవితంలో రెండవసారి లొంగిపోవటం - ఆ దుర్మార్గుడు నన్ను హింసలుపెట్టి నన్ను నలిపి వెళ్ళగొట్టాడు.

ఒంటరిగా బయట ప్రపంచంలో అడుగుపెట్టిన ఆడది ఎటువంటి పరిస్థితికి గురవుతుందో అనుభవం నాకు పాఠం చెప్పింది. నావంటి పరిస్థితి ఏ ఆడదానికి రావద్దు.

నన్ను ఈ స్థితికి దిగజార్చిన మగవాళ్ళపై పగ తీర్చుకోవాలి. నాలో భగ్గున మండుతున్న పరాభవాగ్నిని మగపురుగులపై తీర్చుకోవాలి. నా హృదయాంతరాలలో పరవళ్ళు తొక్కుతున్న పగ, ఈర్ష్యాద్వేషాలు నన్ను నలిపివేసిన చీడ పురుగులపై తీర్చుకోవాలి. ఎలా? ఎలా?

నాలో చెలరేగిన అగ్నిజ్వాలలు నీరులా చల్లారిపోయాయి. నా అసహాయస్థితికి నిలువునా నీరైపోయాను.

నాలో బలసత్వాలు వుడిగిపోయాయి. నడవటానికే శక్తిని కోల్పోయాను కళ్ళు బైర్లు కమ్మాయి. శరీరం తిరిగింది. అంతే! తూలి ఇక్కడ పడ్డాను.

తరువాత మీరొచ్చి లేపారు.

"సుశీలా! నీ కన్యాయం జరిగింది" అంతకన్నా అతని కేమనాలో తోచలేదు.

"చిన్నప్పటి నుండి భగవంతుడు కూడా నా కన్యాయం చేశాడు. నా దుస్థితికి ఏ ఆడది కన్నీరు కార్చకున్నా పర్వాలేదు. కాని ఏ ఆడదానికి ఇటువంటి పరిస్థితి రావద్దు... దగ్గుతెర అడ్డమొచ్చి ఆమెను ఉక్కిరి బిక్కిరి చేసింది.

"సుశీలా! డాక్టర్ను పిలుచుకొస్తా. నిన్ను బాగుపరుస్తా" లేచాడు.

ఆమె వారించింది. వద్దు. "నా కొరకు మీరు బాధపడొద్దు. నేనెలాగు బ్రతకను" — అని అన్నా అతను వినిపించుకోక బయటపడి కొంచంసేపట్లో డాక్టర్ను తీసుకొచ్చాడు.

డాక్టరు ఆమెను పరీక్షచేసి పెదవి విరుస్తూ ఆమెపై తెల్లటి దుప్పటిని కప్పాడు.

★